17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 23 జూన్ 2024 | పేజీలు 8

## శ్రీవారి ఆలయంలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ



**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన మలయప్ప స్వామి వారు గరుడునిపై ఆలయ మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్య దేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామి వారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞాన వైరాగ్య ప్రాప్తి కోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు. గరుడ వాహన సేవలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం పాల్గొన్నారు.

## జగన్ గురించి మాట్లాడుకోవాల్సిన అవసరం లేదు

**హోం మంత్రి అనిత**




**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం చేరుకున్న ఏపి హోంమంత్రి వంగలపూడి అనిత. శుక్రవారం విజయవాడ నుంచి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్నారు. హోం మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి తిరుపతి జిల్లా పర్యటనకి విచ్చేశారు. ఈమెకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ గురించి అంతగా మాట్లాడుకోవాల్సిన అంత అవసరం లేదు. గత ప్రభుత్వ హయాంలో 2019 నుండి చివరి అసెంబ్లీ సభ వరకు కౌరవ సభగా మార్చేశారు అసెంబ్లీలో వికృతి ఆనందం పొందారు. 2024 ఎన్నికల అనంత ఏపీ ప్రజలు నిన్న మొదలైన అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేయడంతో ఆంధ్రప్రదేశ్ ఊపిరి పీల్చుకుందన్న తీరు ఏపీలో ఉంద అని ఆమె తెలిపారు. అనంతరం రోడ్డు మార్గాన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలకు బయలుదేరారు.

## కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిపై
# వైకాపా పట్టణాధ్యక్షుడి కన్ను



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట పరిసర ప్రాంతాల్లో ఖాళీస్థలం కనబడితే చాలు, కాలవైన, గుట్ట అయినా, నీటి గుంటైనా కన్నేశాడంఅంటే కబ్జా చేయాల్సిందే. ఈ కబ్జారాయుడు పేరు గత ఐదేళ్లుగా అప్పటి రూలింగ్ పార్టీ అయిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, ఇప్పటి అధికార పార్టీలోనూ నిత్యం ప్రతిధ్వనిల వినపడుతున్న పేరు రేణిగుంట వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు. గత ప్రభుత్వ హయాంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, ఆయన తనయురాలు పేరు చెప్పుకొని అటు ప్రజలను ఇటు అధికారులను బెదిరిస్తూ మూడు కాలువలు ఆరు చెరువులుగా కబ్జా చేసుకుంటూ వచ్చాడు. అప్పట్లో అధికారులు అప్పట్లో అధికారులు ఎవరైనా అడిగితే నియోజకవర్గ అధిష్టానం నిర్ణయం అంటూ ఈయన గారు విహరించిన తీరు అప్పట్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకెళ్తే రేణిగుంట పట్టణ సమీపంలో, మూడురాష్ట్రాలను కలిపే ప్రధాన జాతీయ రహదారులకు ఇరువైపులా ఉన్న స్థలాలకు డిమాండ్ ఉండటంతో పట్టణంలోని అధికార పార్టీకి చెందిన పట్టణ అధ్యక్షుడు నిర్వాహకం. జాతీయ రహదారి పక్కనే ఉన్న 6ఎకరాల 72సెంట్లు (చంగ్రాయిని గుంట) ప్రభుత్వ భూమిపై కన్నేసి కబ్జాకు పాల్పడ్డాడు. దీని విలువ సుమారు 18 నుండి 20 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా. ఈ ప్రాంతంలో ముందుగా చదును చేసి చిన్నపాటి రూములు వేసి వ్యవహారాన్ని చక్కదిద్దేశాడు. అనంతరం ఒక్కో రూమ్ స్థలాన్ని సుమారు ఇరవై లక్షల రూపాయలకు అమ్మేసి సొమ్ము చేసుకున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. భూ ఆక్రమణకు పాల్పడంతో స్థానికంగా ఉన్న కొందరు అడ్డు చెప్పడంతో తెలివిగా వ్యవహరించి ఈ ప్రాంతంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి అంబేద్కర్ భవనం సంబంధించి స్థలం అంటూ స్థానికులను మాయమాటలతో చెప్పడం మొదలుపెట్టాడు. అంతే కాకుండా ఏర్పర్చిన రూములకు భారత రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటో తగిలించి దళిత వాదాన్ని ఎత్తే ప్రయత్నం చేపట్టాడు. రెవెన్యూ అధికారులు ఎవరైనా వస్తే దళితుల భూమి దళితుల ఇల్లు అని బెదిరింపులకు పాల్పడుతూ వివరించు సాగి వచ్చాడు. నూతన ఎమ్మెల్యేగా బాధ్యతలు స్వీకరించిన బొజ్జల సుధీర్‌రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా, మండల వ్యాప్తంగా చర్యలు చేపడుతున్న నేపథ్యంలో ఈస్థలం పైన కూడా కాస్త దృష్టిపెట్టి కబ్జా కోరల నుండి రక్షించి ప్రభుత్వానికి స్వాధీన పరచుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## డయేరియా విషయంలో నిర్లక్ష్యం వద్దు

**మెరుగైన వైద్య సేవలను అందించండి**

**జిల్లా కలెక్టర్ సగిలి షన్‌మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** డయేరియా విషయంలో నిర్లక్ష్యం తగదని మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్‌మోహన్ ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్టాప్ డయేరియా క్యాంపెయిన్"-2024 కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని సంబంధిత శాఖల అధికారులైన ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డయేరియా నియంత్రణ వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు రెండు నెలల పాటు ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. మంచినీటి పైపులైన్లు, లీకేజిలు లేకుండా చూడాలన్నారు. విలేజ్ సెక్రటేరియట్, ఎఎన్‌ఎం, అంగన్వాడీ సిబ్బందితో ఇంటింటా ప్రచారంచేయాలన్నారు గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని,ఎఎన్‌ఎం అంగన్ వాడీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రతపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలన్నారు. జూలై 1 నుండి ఆగష్టు 31 వరకూ రెండు నెలల పాటు నిర్వహించే డయేరియా నియంత్రణ ప్రచార కార్యక్రమాన్ని ఐదేళ్ళ లోపు చిన్నారులు ఎవరూ డయేరియాతో చనిపో కూడదనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమంను చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం,వ్యర్ధాల సక్రమ నిర్వహణ,సురక్షిత తాగు నీరు, ఫంక్షనల్ టాయిలెట్సుపై ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు,జింక్ ట్యాబ్లెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అదేవిధంగా రోటావైరస్, మీజిల్స్ ఇంజక్షన్లు వేయడం వంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. హైరిస్క్ ఏరియాల్లో ర్యాపిడ్ యాక్షన్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సంబంధిత శాఖల భాగస్వామ్యం తోపాటు వివిధ స్వచ్ఛంధ సంస్థలను కూడా ఈప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాల్సి ఉంటుందనన్నారు. డయేరియా నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలనన్నారు. ఈ ప్రచార అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో ఈనెల 22 లోపు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో

మిగతా 2లో

## డయేరియా నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయండి

**మంచినీటి పైపులైన్లు, ఓహెచ్ఎస్ఆర్‌లు పరిశుభ్రంగా ఉండేలా, లీకేజిలు లేకుండా చూడాలి**

**వాటర్ సోర్సుల్లో నీటి కంటామినేషన్ ఉన్నట్లు గుర్తిస్తే తక్షణ చర్యలు చేపట్టాలి**

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీలపై శ్రద్ధ పెట్టి నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలి**

**ఇంఛార్జ్ జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర**




**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** డయేరియా నియంత్రణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండు మాసాల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని స్టాప్ డయేరియా షెడ్యూల్ మేరకు ప్రణాళికా బద్ధంగా పంచాయితీ రాజ్,ఆర్ డబ్ల్యూఎస్, మునిసిపల్ శాఖలు, ఆరోగ్య శాఖ తదితర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని, సున్నా నుండి 5 సం.లలోపు పిల్లలు మరణాలను నియంత్రించాలని, వివిధ శాఖల అధికారులతో వారి శాఖలపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రతి అధికారి పని చేయాలనీ ఇంఛార్జి కలెక్టర్ ధ్యాన చంద్ర పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వర్చువల్ విధానంలో అన్ని మండలాల తాసిల్దార్లు, ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, మునిసిపల్, డివిజన్ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, జిల్లా అధికారులతో ప్రత్యక్ష సమన్వయ సమావేశం కలెక్టర్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ డయేరియా నియంత్రణ, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు జూలై 1వ తేదీ నుండి ఆగస్టు 31 వరకు రెండు మాసాల పాటు జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాన్ని స్టాప్ డయేరియా షెడ్యూల్ మేరకు ప్రణాళికా బద్ధంగా పంచాయితీ రాజ్,ఆర్ డబ్ల్యూఎస్, మునిసిపల్ శాఖలు, ఆరోగ్య శాఖ, స్త్రీశిశుసంక్షేమ శాఖల అధికారులు సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించాలని, సున్నా నుండి 5 సం.లలోపు పిల్లలు మరణాలను నియం త్రించాలని, వివిధ శాఖల అధికారులతో వారి శాఖలపై సమీక్ష నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా ప్రతి అధికారి పని చేయాలన్నారు. స్టాప్ డయేరియా

మిగతా 2లో

# డయేరియా విషయంలో నిర్లక్ష్యం వద్దు

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా స్థాయి ఇంటర్ సెక్టోరల్ టాస్కు ఫోర్సు కమిటీని ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, జింక్,ఐవి ఫ్లూఇడ్స్ సరిపడిన స్టాకు అందు బాటులో ఉంచాలని, ఈనెల 24 నుండి 30వ తేదీ లోపు విలేజి, వార్డు సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ , పిహెచ్సి, యుహెచ్సి జిల్లా స్థాయి మైక్రో ప్లాన్ రూపొందించుకుని ఏఆర్ఎస్, జింక్ కార్నర్, కమ్యునికేషన్ స్ట్రాటజీ మానిటరింగ్ మెకానిజాన్ని రూపొందించుకోవాల్సి ఉంటుందనన్నారు. అలాగే డయేరియా నియంత్రణపై ఈనెల 24 నుండి 30 వరకు గ్రామ,వార్డు సచివాలయాలు,విలేజ్ హెల్తు క్లినిక్లు,పిహెచ్సి, జిల్లా స్థాయిలో అందరు స్టేక్ హోల్డర్లకు కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వాలన్నారు. ఆర్ డబ్ల్యుఎస్ వారు గ్రామ, మండల,జిల్లా స్థాయిల్లో వాటర్ క్వాలిటీ పరీక్షల కిట్లు అందుబాటులో వుంచి పెద్దఎత్తున నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలనన్నారు. అన్నిఅంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులందరికీ సురక్షిత, వేడి నీళ్ళు తాగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్ లు, నీటి ట్యాంకులందు శుభ్రతను పరీక్ష చేసి క్లోరినేషన్ అయిన తర్వాతనే విడుదల చేయాలన్నారు. మండలం నందు డయేరియాపై సెన్సిటైజేషన్ కార్యక్రమం వైద్యాధికారులు మరియు లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో ఈనెల 24న పూర్తి చేసి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. మండల వైద్యాధికారులు వెంటనే ఏఎన్ఎం, ఆశా, అంగన్వాడి కార్యకర్తలకు డయేరియాపై శిక్షణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని తెలిపారు. శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 5 సంవత్సరాలలోపు పిల్లలను ఇంటింటి సర్వే ఏఎన్ఎం ఆశా అంగన్వాడీ కార్యకర్త ద్వారా చేసి డయేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఎక్కడైనా డయేరియా కేసు వస్తే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలియజేసి మెడికల్ క్యాంపు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో డయేరియాపై విపులంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సిహెచ్ఓ, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు డయేరియా రాకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీటన్నింటినీ జిల్లా అధికారులు పర్యవేక్షిస్తూ డయేరియా మరణాలు రాకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్త తీసుకోవాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ విజయ్ కుమార్, డి సి హెచ్ ఎస్ డా. రాజశేఖర్, జెడ్పి సిఈఓ గ్లోరియా, డిపిఓ లక్ష్మి, అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ డా.ప్రసాద్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి నాగ శైలజా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# డయేరియా నియంత్రణకు కట్టుదిట్టమైన ప్రణాళిక అమలు చేయండి

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసి సోమవారం సంబంధిత శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి ప్రణాళికా బద్ధంగా టైం లైన్ మేరకు డయేరియా ప్రబలకుండా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని,తగినంత ఓఆర్ఎస్, జింక్, ఫ్లూయిడ్స్, గ్రామీణ ఆరోగ్య కేంద్ర స్థాయి వరకు స్టాక్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయిలోని అందరూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వాటర్ సోర్సుల్లో వెంటనే నీటి కాలుష్య పరీక్షలు నిర్వహించి, నిర్ధారణ అయినచో నియంత్రణ చర్యలు చేపట్టాలని, పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యుఎస్,మున్సిపల్ శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే వివిధ డ్రైన్ల గుండా వెళ్ళే తాగునీటి పైపులైన్ల లీకేజీలను అరికట్టాలని, ఓహెచ్ఎస్ఆర్లను, వాటర్ ట్యాంకులను కూడా పూర్తిగా తనిఖీ చేసి శుభ్రం చేయడం, క్లోరినేషన్ చేయడం, లీకేజీలను నియంత్రించాలని అన్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బందిని, ఎఎన్ఎం అంగన్వాడీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పూర్తి భాగస్వామ్యంతో వ్యక్తిగత పరిశుభ్రతపై ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, వ్యర్థాలసక్రమ నిర్వహణ, సురక్షిత తాగునీరు, ఫంక్షనల్ టాయిలెట్సుపై ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు,జింక్ ట్యాబ్లెట్లు పంపిణీకి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. హైరిస్క్ ఏరియాల్లో ర్యాపిడ్ యాక్షన్ చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని సంబంధిత శాఖల భాగస్వామ్యంతో పాటు వివిధ స్వచ్ఛంధ సంస్థలను కూడా ఈ ప్రచార కార్యక్రమంలో భాగస్వాములను చేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 24లోపు



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ హెల్త్ అండ్ వెల్నెస్ ఐదేళ్ళ లోపు చిన్నారుల ను గుర్తించడం చేయాలని ఈనెల 24 నుండి 30 వ తేదీ లోపు విలేజ్,వార్డు సచివాలయాలు, విలేజ్ హెల్త్క్లినిక్, పిహెచ్సి, యుహెచ్సి, జిల్లాస్థాయి మైక్రో ప్లాన్ రూపొందించుకున్న మేరకు ఓఆర్ఎస్, జింక్ స్టాక్ ఏర్పాటు, కమ్యునికేషన్ స్ట్రాటజీ మానిటరింగ్ మెకానిజాన్ని ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా రెవెన్యూ, పోలీస్ అధికారులు, సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉండాల ని సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన నేపథ్యంలో అధికారులు పూర్తి స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలు ద్వారా పేద ప్రజలకు సేవలు అందించే కార్యక్రమాలపై శ్రద్ధ పెట్టాలన్నారు. డెంగ్యూ కేసులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, సివిల్సప్లైస్ గోడౌన్, ఎంఎల్ఎస్ పాయింట్ల పనితీరు సక్రమంగా ఉండాలన్నారు. స్కూల్ కిట్స్ విద్యార్థులకు పంపిణీ స్థానిక ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రత్యక్షంగా పాల్గొనగా డివిజన్, మండల స్థాయి అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

## 20వ వార్డులో వీధి దీపాలు ఏర్పాటు

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు 20 వవార్డు మీర్జా ఆధ్వర్యంలో 20 స్ట్రీట్ లైట్లు వీధి దీపాలు మరమ్మత్తుల కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డులో సభ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్ని సార్లు అర్జీలు పెట్టిన అధికారులకు చెప్పిన కనీసం పట్టించుకునే పాపాన పోలేదు ఈరోజు వార్డులో మీర్జాకి తెలపగా వారు తక్షణమే స్పందించి మునిసిపల్ అధికారుల సహాయంతో మరమ్మతులు కార్యక్రమం చేశారు. వార్డులోని సభ్యులందరూ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి మిర్జాకి కృతజ్ఞతలు తెలిపారు.



## టీడీపీ కార్యకర్తకు మాజీ ఎంపీపీ పరామర్శ

**పుత్తూరు, మేజర్ న్యూస్:** పుత్తూరు రూరల్ మండలం తడుకు గ్రామపంచాయతీ టీ.ఆర్.కండ్రిగ కాలనీకి చెందిన టీడీపీ కార్యకర్త ఎం.ఎస్.ఎం.రవి అనారోగ్యం బారిన పడటంతో పుత్తూరు మాజీ ఎంపీపీ, చిత్తూరు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు గంజి మాధవయ్య శనివారం పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు. ఆయన వెంట తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, పుత్తూరు రూరల్ మాజీ అధ్యక్షుడు కరుణా యాదవ్, మాజీ ఎంపీటీసీ ఆదిమందడి, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్కు శుభాకాంక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:** రాష్ట్ర ఐటీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ మంత్రి నారా లోకేష్ కు తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శనివారం విజయవాడలోని మంత్రి నారా లోకేష్ను తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, బిజ కృష్ణ యాదవ్, మునుస్వామి యాదవ్, యశ్వంత్ రెడ్డి, ఆనంద్ యాదవ్ అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు.

## నడిచే దారిలో మురికి నీరు

**వాకాడు, మేజర్న్యూస్:** వాకాడు మండలం నెల్లిపూడి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటఒడ్డిపాలెం గ్రామంలో కొందరు తమ ఇళ్లల్లోని మురికి నీటిని దారిలోకి వదలి వేయడంతో మురికి నీరు చేరడంతో దోమలు బెడదా ఎక్కువ అయినాయి. దానికి తోడు మురికి నీరు దుర్గందం వెదజల్లడంతో ఇళ్ల లోకి దోమలు రావడంతో ప్రతి ఒక్కరూ అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, గ్రామస్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మురికి చెత్త దారిలో చేరడంతో విష జ్వరాలతో పాటు, డయేరియా వచ్చే అవకాశాలు ఉన్నాయి, ఈ విషయంపై మండల అధికారులతో పంచాయతీ పాలకులతో గ్రామస్తుల విన్నవించిన పట్టించుకున్న దాఖలు లేవు, ఇకనైనా కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరురున్నారు.



## వేడుకగా అయోధ్యరామునికి నాట్య నీరాజనం ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్:**

ప్రైడ్ ఇండియ కల్చరల్స్, సిటిజెన్స్ వెల్ఫేర్ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా రెండు రోజులు తలపెట్టిన అయోధ్యరామునికి నాట్య నీరాజనం మహతి ఆడిటోరియంలో శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించిన ఈ కార్యక్రమనికి దేశం నలుమూలల నుంచి పలువురు నృత్య కళాకారులు పాల్గొని నృత్యకళాకారులు, కూచిపూడి, భరతనాట్యలతో అలరింపజేశారు. అనంతరం సంప్రదాయాన్ని పాటిస్తూ నాట్య గురువులను వారి శిష్య బృందంచే గురు పూజోత్సవం ఘనంగా నిర్వహించారు. నృత్యం ప్రదర్శించిన కళాకారులను అయోధ్యరామ అవార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇండియన్ ప్రైడ్సెలెబ్రిటి ప్రతిష్ఠాత్మక అవార్డులతో ఘనంగా సత్కరించారు. సిటజెన్స్ వెల్ఫేర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రైడ్ ఇండియ కల్చరల్స్ సీఈవో కోల వేంకటేశ్వర రావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతీసంప్రదాయాలను కాపాడడం మహిళా సాధికారత, పర్యావరణ పరిరక్షణ తదితర సామాజిక సేవలు తమ సంస్థ పెద్దల సలహా సహకారమలతో గత 15 సంవత్సరాలుగ నిర్వహించడం తన భాగ్యమన్నారు. కళా వికాస కార్యక్రమాలలో పాటు పలు సేవా కార్యక్రమాలతో తమ వంతు సేవాలు అందించడం సంతోషకరమన్నారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న సుగుణమ్మ, భాను ప్రకాష్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డితో పాటు పలువురు ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు.





## మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సాయం



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం,చిల్లకూరు గ్రామంలో బాపనపాటి ఆనందయ్య మరణించడంతో వారి కుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని రాజనేని రామా నాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు ధాత్రుత్వంతో, తమ ట్రస్ట్ సభ్యులు బాబు ద్వారా శనివారం ఆనందయ్య భార్య లక్ష్మమ్మకు అందజేశారు.భవిషత్తులో వీరికి తమ ట్రస్టు ద్వారా సహాయ, సహకారాలు అందజేస్తామని శ్రీనివాసులు నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కొట్టు రాదయ్య, నగరం ఆర్మోగం, వెందోటి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ గుడి ఆర్చి నిర్మాణానికి శంకుస్థాపన



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రాచపాలెం గ్రామంలో కొండపై వెలసి ఉండు లక్ష్మి కనకదుర్గమ్మ గుడి ఆర్చి నిర్మాణానికి శుక్రవారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్.ప్రతాప్ రాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎబ్బురు శ్రీనివాసులు అండ్ బ్రదర్స్ వారి సహకారంతో, గ్రామ ప్రజలందరి సహాయ సహకారాలతో అమ్మ వారి గుడి ఆర్చి నిర్మాణం చేపట్టామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పీఠాధిపతి సద్గురు శివానంద స్వాములు, కనకదుర్గమ భక్తులు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో పారిశుధ్యం కరువు

**- దుర్గంధమైన వాసన రోగులు ఇబ్బందులు**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం150 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పారిశుధ్యం మురుకు నీరు నిల్వతో దుర్గంధమైన వాసనతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా రోగులు. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు పలుమార్లు ఆసుపత్రి సూపర్డెంట్. ఆర్ఎమ్ఓ. సిబ్బందికి చెప్పిన స్పందనలేదని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు పారిశుధ్య పనిని పరిశీలించి సమస్యను పరిష్కరించాలని శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు. ఆసుపత్రి రోగులు కోరుతున్నారు.

## అంగన్వాడీల "బడికి పోదాం"



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** అంగన్‌వాడి కేంద్రంలో రాయలచెరువు సెక్టారులో నెత్త కుప్పం హెచ్ డబ్ల్యు నందు తల్లులకు, పిల్లలకు పరిసరాల పరిశుభ్రతను గురించి డయేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి తల్లులకు అవగాహన కల్పించాలని రాయలచెరువు క్లస్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి అన్నారు. శనివారం మండలంలోని నెత్తి కుప్పం హెచ్ డబ్ల్యు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీల బడికి పోదాం కార్యక్రమం లోతల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్య, పౌష్టిక ఆహారాన్ని అందిస్తామన్నారు. అదేవిధంగా బడికి పోదాం అనే కార్యక్రమంలో భాగంగా మూడు సంవత్సరాలు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాల్లో ఇచ్చిన పౌష్టికాహారం తీసుకుంటూ ఆటపాటల ద్వారా విద్యను అంగన్వాడీ కేంద్రాల్లో జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ప్రాజెక్ట్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రేవతి, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, అంగన్వాడి కార్యకర్తలు దేవికి, మునెమ్మ, గౌతమి, ఆశా కార్యకర్తలు భారతి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ శ్మశాన వాటిక ఆక్రమణ

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని గోసలకురపల్లికి చెందిన ఎస్సీ శ్మశాన వాటిక ను కొందరు ఆక్రమణ చేశారని శనివారం స్థానిక తాహాశిల్దార్ కార్యాలయం లో సమతా సైనిక్ దళ్ తరపున మహేష్ పిర్యాదు చేశారు.వెంటనే డిప్యూటీ తాహాశిల్దార్ మాధవి గ్రామ రెవిన్యూ అధికారిని, సర్వేయర్‌ను సదరు వివాద స్మశాన వాటిక దగ్గరకు వెళ్ళి ఆక్రమణ జరిగినది వాస్తవమేనా? అని నిజనిర్ధారణ చేయమన్నారు.అక్కడికి వెళ్ళిన గ్రామరెవిన్యూ అధికారి నాగలకుంట సర్వే నెంబర్ 98/7 అని విస్తీర్ణం 3.49 ఎకరాలు ఉందని తెలియజేశారు గాని యస్సి స్మశాన వాటిక ఆక్రమణ విషయం నిగ్గుతేల్చలేదని మహేష్ తెల్పారు. అలాగే మండల సర్వేయర్ ద్వారా ఒకసారి సర్వే చేయిస్తామని చెప్పారని ఆయన అన్నారు.ఈ విషయం పైన మా నేటిదినపత్రిక ప్రతినిధి గ్రామరెవిన్యూ అధికారిని వివరణ అడుగగా నాగలకుంట ఎక్కడ గాని ఆక్రమణకు గురికాలేదని,నాగలకుంటలోనే స్మశానం ఉందని, గతంలో ప్రవేటు వ్యక్తుల సెటిల్ మెంట్ భూమిలో స్మశానంగా వాడుకున్నారని, ప్రస్తుతం భూమి రేట్లు పెరగడంతో వాళ్ళు అక్కడ అటువంటి కార్యక్రమాలు జరగనీయడం లేదని తెల్పారు.



# రాబోయే రోజుల్లో జగన్ ఒంటరే

**జగన్ అక్రమాలను కూటమి ప్రభుత్వం వెలికితీస్తుంది**

**ప్రజా క్షేత్రంలో మాట్లాడే అర్హత జగన్ కోల్పోయాడు**

**సమావేశంలో బీజేపీ నేత భాను ప్రకాశ్ రెడ్డి**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాబోయే రోజుల్లో వైసిపి ఖాళీ అవడంతో జగన్ వెంట నడిచేవారు ఇక ఉండరని, జగన్మోహన్ రెడ్డి ఇకపై ఒంటరి గానే మిగిలిపోతారని బిజెపి నేత భానుప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాజాగా జగన్ ట్విట్టర్లో రాష్ట్రంలో చంద్రబాబు విధ్వంస పాలన ప్రారంబమైందని, ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడానికి తనకు మద్దతుగా నిలవాలని ట్విట్టర్లో పోస్ట్ చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. 2019లో అధికారం దక్కించుకున్న జగన్మోహన్ రెడ్డి ప్రజా వేదిక కూల్చివేతతో విధ్వంస పాలన ప్రారంభం చేసి ఆయన అధికారంలో ఉన్నన్నాళ్లు రాష్ట్రంలో ప్రజలందరూ భయభ్రాంతులకు గురైన అనేక సంఘటనలను, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిన విషయాలను మరిచిపోయాంన్నారు. ఇరిగేషన్ విభాగానికి సంబంధించిన భూమిలో పార్టీ కార్యాలయాన్ని నిర్మిస్తే చట్టప్రకారం కూటమి ప్రభుత్వం కూల్చి వేస్తోందని స్పష్టం చేశారు. విధ్వంస పాలన జగన్మోహన్ రెడ్డి అనుసరించి, చట్టబద్ధ పాలన ప్రారంభించిన కూటమి ప్రభుత్వం పై జగన్ విమర్శలు చేయడం పట్ల ప్రజలు నవ్వుకునే పరిస్థితి మొదలైంది అన్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన చేస్తే ఒప్పు, సీఎంగా చంద్రబాబు అక్రమాలను అడ్డుకుంటే మాజీ సీఎం జగన్‌కు తప్పుగా కనిపించడం విడ్డూరంగా ఉందన్నారు.

ఆయన ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎంతగా విసిగిపోయారో 2024 ఎన్నికల్లో తమలో దాగివున్న భయాన్ని ఓటు రూపంలో ప్రజలు చూపించి జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా తీర్పు ఇచ్చారన్నారు. ఈ తీర్పు పట్ల అయినా జగన్ మార్పు చెందుతారనుకుంటే అదేమీ లేకుండా విమర్శలకు దిగడం మంచి పద్ధతి కాదన్నారు. ఇకనైనా నోరు అదుపులో పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి నడుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సింగిల్ డిజిట్ కు జగన్మోహన్ రెడ్డి పరిమితమవుతారని భాను ప్రకాశ్ రెడ్డి జోస్యం చెప్పారు.

## నేను బడికి పోతా... డీఈఓ శ్రీకారం

**తిరుపతి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఎస్వి హైస్కూల్ తిరుపతి నందు "నేను బడికి పోతా" కార్యక్రమానికి సంబంధించి జిల్లా ఉప విద్యా శాఖ అధికారి, తిరుపతి వారి ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి ప్రధానోపాధ్యాయులు మండలవిద్యాశాఖధికారుల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో కింది అంశాల గురించి వివరించడం జరిగినది. అజెండా అంశాలలో నేను బడికి పోతా కార్యక్రమం, స్టూడెంట్ కిట్లు పంపిణీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్, 10వ తరగతి ఫలితాల సమీక్ష, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, మై స్కూల్‌ప్లస్ (ఇంటర్మీడియట్) ఫలితాలు, అకాడమిక్ ప్లానింగ్ 2024–25 సంవత్సరానికి, మిగిలిన సైకిళ్ళ పంపిణీ, యుడైస్ ప్లస్ ప్రోగ్రెషన్, వర్క్ అడ్జస్ట్మెంట్ తదితర 11 అంశాలతో కూడిన కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్, ఉప విద్యాశాఖధికారి బాలాజీ, తిరుపతి డివిజన్ ప్రధానోపాధ్యాయులు సంఘప్రెసిడెంట్ డా.వెంకటరమణ, డివిజన్‌లోని మండల విద్యాశాఖాధికారులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరైనారు.



## బెట్టింగ్ నకిలీ ట్రేడింగ్ అప్లికేషన్ల వెబ్‌సైట్ల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**హెూం మంత్రిని కోరిన టిఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితని తిరుపతి ఎయిర్పోర్ట్ నందు కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. రాష్ట్రంలో అనేక కొత్త బెట్టింగ్, సెబి అనుమతి లేని బైనరీ ట్రేడింగ్, మల్టీ లెవెల్ మార్కెటింగ్‌యాప్స్ యువతను, నిరుద్యోగులను సులభ మార్గంలో డబ్బులు సంపాదించుకోవచ్చు అని మభ్యపెట్టి వారి దగ్గర నుండి వేల నుండి లక్షలాది రూపాయల పెట్టుబడి రూపంలో డిపాజిట్లు చేయించుకుని పెద్దమొత్తంలో ఇలాంటి పెట్టుబడులు మొత్తం పోగేసుకున్న తర్వాత ఈ యాప్ లన్నీ కూడా ఆఫ్లైన్లోకి వెళ్లిపోతున్నాయి. ఇలాంటి బోగస్ అప్లికేషన్లు, వెబ్సైట్‌ల నిర్వాహకులు ప్రమోట్ చేస్తున్న ఇన్ఫ్లుయెన్సర్లపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా పోలీస్ శాఖలో ఇలాంటి అప్లికేషన్లు నకిలీ వెబ్సైట్లను మన రాష్ట్రంలో నియంత్రించడానికి నూతన శాఖను ఏర్పాటు చేసే అంశంపై కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు**

**సరస్వతి విగ్రహం ఆవిష్కరణ**

**ధన్యవాదాలు తెలిపిన విద్యార్థులు**



**కోట, మేజర్‌న్యూస్:** విద్యనభ్యసించిన పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నడుం బిగించిన పూర్వవిద్యార్థుల ఔన్నత్యానికి సర్వత్రా ప్రసంశలు వచ్చాయి. ప్రభుత్వం నుంచి గురుకలంలో మౌలిక వసతుల కల్పనలో సాగుతున్న జప్యంతో విద్యార్థులు అవస్థలు పడుతుండడంతో గురుకులం బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపల్ నారాయణరావు చొరవ విద్యార్థులకు వరంగా మారింది. ప్రిన్సిపల్‌గా బాధ్యతలు చేట్టింది మొదలు పాఠశాలలో విద్యతో పాటు మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇటు ప్రభుత్వం నుంచే కాకుండా పూర్వవిద్యార్థులను అందులో మమేకం చేయడంతో సత్ఫలితం వచ్చింది. శనివారం కోటలోని మహాత్మా జ్యోతిరావుపూలే స్కూల్, కళాశాలలో ఎన్నడూలేని విధంగా స్ఫూర్తిదాయకమైన అపూర్వ ఘట్టం ఆవిష్కృతం అయింది. ప్రిన్సిపల్‌గా నారాయణరావు బాధ్యతలు చేపట్టిన తర్వాత కళాశాల విద్యార్థులు సాధించిన రాష్ట్రస్థాయి ర్యాంకులు అందరినీ ప్రభావితం చేసిందని చెప్పవచ్చు. కళాశాలలో ప్రతికూలమైన వాతావరణంలోనూ ప్రిన్సిపల్ నారాయణ రావు ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పేరు తెచ్చు కోవడంతో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు సంతోషంతో తమ వంతు సహకారం అందించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. అందులో భాగంగా శనివారం 2003–2004 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థులు పాఠశాలలో మంచి నీటి శుద్ధి యంత్రం ఏర్పాటు, సరస్వతి విగ్రహం ఏర్పాటు చేయడమే కాకుండా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం సంస్థ లోని ప్రతి ఉద్యోగి ని ఆయా. వంట మనుషులు, ఉపాధ్యాయులు, లెక్చరర్లు, ప్రిన్సిపల్ వరకు సుమారు 80 మందిని ఎంతో ఘనంగా సన్మానించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యార్థులు తాము ఈ పాఠశాలలో విద్యనభ్యసించడం ద్వార క్రమ శిక్షణతో కూడిన విద్యతో మంచి స్థితిలో ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు కూడ ఒక లక్ష్యంతో చదివి ఉన్నత స్థితికి చేరాలని ఆకాక్షించారు. ప్రిన్సిపల్ నారాయణ రావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల ఔన్నత్యాన్ని కొనియాడుతూ వారు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలిపారు.





# రవాణా శాఖ మంత్రికి సన్మానం

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మర్యాదపూర్వకంగా గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలం కార్యదర్శి అన్నామలై, జనసేన పార్టీ సీనియర్ నాయకులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శనీశ్వర స్వామి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసంగా పేరు గాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో శనివారం పురస్కరించుకొని శనీశ్వర స్వామికి అభిషేకాలు నిర్వహించారు. ముందుగా కలస్థాపన గణపతి పూజ పుణ్యవచనము కలశానికి పుష్పాలతో పూజలు చేసి అనంతరం స్వామి వారికి పాలు పెరుగు, నువ్వుల నూనె, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేసి ఆలయ అర్చకులు స్వామిని చక్కగా పుష్పాలతో అలంకరించి ఆలయ అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు యావన్మంది పాల్గొని శని అభిషేక పూజలు నిర్వహించుకున్నారు.



# సభా విలువలు పాటించడం చేతగాని వ్యక్తి జగన్

- సంప్రదాయాలను గౌరవిస్తానని దైవ సాక్షిగా అసెంబ్లీలో ప్రమాణం
- ప్రమాణాలను పక్కనపెట్టి సంప్రదాయాలను తుంగలో తొక్కిన జగన్
- కబ్జాలు చేసి ఆఫీసులోకి వెళ్తే చట్టం తన పని చేస్తుంది
- తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శాసనసభ సాక్షిగా సభ విలువలు పాటిస్తానని, ఎమ్మెల్యేగా ప్రమాణం చేసి కనీసం సభ విలువలను సాంప్రదాయాలను పాటించడం చేతకాని వ్యక్తి జగన్ అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు విమర్శించారు. బీసీ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడు అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరిస్తుంటే సభలో ఉండకపోవడం తన సభ్యులను కూడా రావాల్సిన అవసరం లేదని చెప్పడం జగన్ నీతిమాలిన చర్య అన్నారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దైవ సాక్షిగా ఒట్టు వేసి ప్రమాణస్వీకారం చేసి ఇలాంటి సిగ్గుమాలిన పనులు చేసిన జగన్ రాజకీయాలకు పనికిరారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా స్పీకర్ గా తమ్మినేని సీతారాం బాధ్యతలు చేపడుతున్న సందర్భంలో ఆయనకు సభలో ప్రతిపక్ష హోదాలో చంద్రబాబు గౌరవించారన్నారు. స్పీకర్ కి ఇయ్యాల్సిన గౌరవాన్ని సభా సాంప్రదాయాలను చంద్రబాబు పాటించారు. అయితే జగన్మోహన్ రెడ్డి ఓటమి జీర్ణించుకోలేకపోతున్నాడని, ప్రజలు తిరస్కరించినా జగన్మోహన్ రెడ్డి బుద్ధి మారడం లేదన్నారు. సభ సాంప్రదాయాలను పాటించని వ్యక్తి ఎమ్మెల్యేగా అనర్హుడు అన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో చంద్రబాబును ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన కారును అసెంబ్లీ గేటు బయట నిలిపివేశారని, కానీ చంద్రబాబు ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి విషయంలో అలా చేయలేదన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేకపోయినా ఆయన కారును అసెంబ్లీ ప్రాంగణం వద్ద వరకు అనుమతించాలని చంద్రబాబు ఆదేశించారన్నారు. చంద్రబాబు మంత్రుల ప్రమాణ స్వీకారం తర్వాత జగన్మోహన్ రెడ్డి చేత ప్రమాణం చేసేలా ఆదేశించిన వ్యక్తి చంద్రబాబు. అయితే ఆయనను ఎంత గౌరవించినా కుక్క తోక వంకరలా జగన్ బుద్ధి మాత్రం మారడం లేదని, నీచ మనస్తత్వం కలిగిన వ్యక్తి జగన్ అని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అధికారం ఉందని విర్రవీగి అరాచక పాలన తో కబ్జాలు చేసి బిల్డింగులు కడితే ప్రభుత్వాలు చూస్తూ ఊరుకుంటాయని ప్రశ్నించారు. అధికార దాహంతో జగన్ తన సొంత కార్యకలాపాల కోసం ఇరిగేషన్ సంబంధించిన భూమిని కబ్జా చేసి బిల్డింగ్ కట్టారన్నారు. స్పందించిన ఇరిగేషన్ శాఖ శాఖ పరమైన చర్యలు తీసుకున్నది తప్ప దీనిలో రాజకీయ కక్షి లేదన్నారు. అధికారం లేకపోయినా జగన్ ఏదో జరుగుతుందని మాట్లాడుతూ తన సొంత భవనాన్ని కులదోసారని అర్ధనాదాలు పెట్టడం హాస్యాస్పదమన్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ఎంతమంది ఆస్తులను ధ్వంసం చేసి కబ్జాలకు పాల్పడ్డారని, దానికి సమాధానం జగన్మోహన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. నిర్దాక్షణంగా అర్ధరాతుల్లో తెలుగుదేశం పార్టీ నాయకుల ఆస్తులను ధ్వంసం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడు చట్టాన్ని గౌరవిస్తుందని, చట్టం తన పని తాను చేసుకోబోయేలా చూస్తుందన్నారు. ఈ సమావేశంలో తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజినీకాంత్ నాయుడు, నియోజవర్గ అధ్యక్షులు కరణం సందీప్, శ్రీనివాస్ యాదవ్, రఫీ, శ్రీరామ్ బాబి, సంతోష్ రాయల్, దిలీప్ రాయల్, మోహన్ రాయల్, గోపి, శివ, గణేష్ పాల్గొన్నారు.

# సీఎం నారా చంద్రబాబు, లోకేష్‌ను కలిసిన పూతలపట్టు ఎమ్మెల్యే

- కాణిపాకం ఆలయ వేద పండితుల చేత సీఎంకు వేద ఆశీర్వాదం

**ఐరాల, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విజయవాడ నందు ఆయన నివాసంలో శుక్రవారం రాత్రి పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీ మోహన్ మర్యాదపూర్వకంగా కలసి కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి అలయ వేదపండితులచే అశ్వరచన చేసిన తరువాత ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ చేతులు మీదుగా స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాలు,శేష వస్త్రాలు అందజేశారు. గత గడిసిన ఐదు సంవత్సరాలు లో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన కాణిపాకం దేవస్థానంలోఆనేక అవకతవకలు, అవినీతి, అక్రమాలు జరిగాయని వాటిని పూర్తిగా ప్రక్షాళన చేసి అలయ పవిత్రతకుభంగం కల్గకుండా,సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చే భక్తులకు మనోభావాలు దెబ్బ తినకుండా సూచి సామాన్య భక్తులకు అవసరమయ్యే సౌకర్యాలు నిమ్మితం తగునిర్ణయాలు తీసుకోవలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్ కు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు మేరకు పవిత్ర పుణ్యక్షేత్ర మైన కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామి వారి దేవస్థానంలో గత ఐదు సంవత్సరాలలో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు ప్రక్షాళన చేసి సామాన్య భక్తులకు మెరుగైన వసతులు కల్పించి భక్తులు కు త్వరిగతిన దర్శన భాగ్యం కల్పించే చర్యలు తీసుకొని తనవంతు కృషిచేస్తానని ముఖ్యమంత్రికి పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ హామీ ఇచ్చారు.





ఈకార్యక్రమంలో ఆలయ ఈవో వెంకటేశు, ఆలయ ఎఇఓ విద్యాసాగర్ రెడ్డి, వేదపండితులు, కాణిపాకం ఆలయ మాజీ ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ సురేంద్ర బాబు మణినాయుడు,కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు,హరిబాబు నాయుడు, నరసింహులు నాయుడు, ఐరాల మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు వి.గిరిధర్ బాబు, బంగారు పాళ్యం మండల టిడిపి అధ్యక్షులు జయప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే :** అలాగే సీఎం చంద్రబాబు నాయుడు తనయుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్, ఆలయ ఈవో ఎ. వెంకటే శు లు విజయవాడ ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం కలసి కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ వేదపండితులుచేత అశ్వరచన చేయించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు,శేషవస్త్రాలును పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీ మోహన్,ఆలయ ఈవో ఎ. వెంకటేశు లు చేతులు మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, వేదపండితులు, కాణిపాకం ఆలయ మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ సురేంద్ర నాయుడు, (మణి నాయుడు) కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్ రావు,హరిబాబు నాయుడు, నరసింహులు నాయుడు, హేమాద్రి నాయుడు,ఐరాల మండల టిడిపి అధ్యక్షులు వి.గిరిధర్ బాబు, బంగారు పాళ్యం మండల టి డిపి అధ్యక్షులు జయ ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి విశేష పూజలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని చవట గుంటలో వెలసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి శనివారం విశేష పూజలు చేశారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజ లు చేశారు. భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థ ప్రసా దాలు అందుకున్నారు. రాత్రు లందు భజన కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ ధర్మ కర్త మిట్టపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి ఏర్పాట్లను పర్యవే క్షించారు.



# భక్తి ప్రపత్తులతో నగర సంకీర్తన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరంలో ప్రజలు, భక్తులలో మరింత భక్తి భావం పెంచేందుకు భక్తి ప్రపత్తులతో నగర సంకీర్తన చేపట్టినట్లు టిటిడి మాజీ ఉద్యోగి ఎం వాసు అన్నారు. శనివారం నగర సంకీర్తన మండలి సభ్యులు గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో గోవిందరాజు స్వామి ఆలయ మాడ వీధులలో అత్యంత భక్తి ప్రపత్తులతో నగర సంకీర్తన చేపట్టారు. స్థానికులతో కలిసి గుండాల గోపీనాథ్ రెడ్డి నగర సంకీర్తన మండలి ఏర్పాటు చేసి భజన కళాకారులను ఏకతాటిపైకి తీసుకొని వచ్చి ప్రతి శనివారం గోవిందరాజస్వామి ఆలయ మాడవీధుల్లో నగర సంకీర్తన ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం ఉదయం ఐదు గంటలకు భజన మండలి కళాకారులు సాంప్రదాయ దుస్తులతో తప్పేట తాళాలతో గోవింద నామ సంకీర్తన చేస్తూ మాడవీధుల్లో గాన గోష్టి నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుశీల, ముని కుమారి, పద్మావతి,



జయమ్మ, కల్పన, ఉషారాణి, పార్వతి, ధనలక్ష్మి, నిర్మల, వాసురెడ్డి, మునినాధారెడ్డి, కాస్ప పద్నాభం, చంద్ర బాబు నాయుడు, కొండె చెంగారెడ్డి, శంబూలో హరినాద్, పొన్నాల జేజిరెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, పార్వతి, పద్మ, ఉషారాణి, కల్పన, జయమ్మ, మునికుమారి, సుశీల, మహాలక్ష్మి, నరసింహారెడ్డి, నాగరాజు, రాజశేఖర్ రెడ్డి, వాసు, సాయిరెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.

# సీతమ్మ భూములపై ఆరోపణలు అవాస్తం

**- నిబంధనల మేరకే ఆదాయ వనరులకై భూమి లీజు**
**- పామిడి సత్యనారాయణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పంగలూరి సీతమ్మ భూములను నిబంధనలను ఉల్లంఘించి లీజుకు అందిస్తూ దోచుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్నారని మిట్టా లోకేష్ అనేక వ్యక్తి చేసిన ఆరోపణలు అవాస్తవాలని పంగులూరి సీతమ్మ ఆర్యవైశ్య ధర్మసత్రం, శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షుడు పామిడి సత్యనారాయణ తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంగులూరి సీతమ్మ వీలునామా ప్రకారం పంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య ధర్మసత్రం ఏర్పాటు చేసి చట్టబద్దత కూడా చేయడం జరిగిందన్నారు. పంగులూరు సీతమ్మ ఆర్యవైశ్య ధర్మసత్రంలో భవిషత్లో కూడా ఎలాంటి పొరబాట్లకు తావులేకుండా ఉండాలనే ఉద్దేశంతో 28 మంది సభ్యులతో చట్టబద్ధత చేయడంతో పాటు ఈ 28 మందితో కూడిన కన్యకా పరమేశ్వరి ధర్మకర్తలతోనే ఏర్పాటు చేశామన్నారు. ధర్మసత్రం ఆధ్వర్యంలో ఎంఆర్ పల్లిలోనున్న భూములలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తద్వారా ఆదాయ వనరులను పొందాలనే ఉద్దేశంతో ఆర్యవైశ్యులకు 10 ఏళ్లపాటు లీజుకు కల్పించి పలు నిర్మాణాలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పంగులూరి సీతమ్మ ఆస్తుల పరిరక్షణతో పాటు వాటి ద్వారా ఆదాయాన్ని సమకూర్చి ఆలయంతో పాటు ధర్మసత్రం నడపడం, ఆర్యవైశ్యుల ఆదరణకు సేవా కార్యక్రమాల నిర్వహణకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. దీనిపై కొందరు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఈ సమావేశంలో శ్రీకన్యకాపరమేశ్వరి ఆలయ కమిటీ కార్యదర్శి కొండూరి మహేష్, కోశాధికారి శిరీష, రవిచంద్రశేకర్, కాసా రమేష్, లక్ష్మీనారాయణ, పి.హిమకర్, సుబ్బారావు, తీర్థప్రసాద్, టి.రమేష్, నామా రాజేస్, మిట్టా ప్రదీప్, వెంకట సురేష్ పాల్గొన్నారు.




## గూడూరు వద్ద కుంగిన కల్వర్టు

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** మండలంలోని విందూరు వద్ద ఆర్ బి రోడ్డు మీద ఉన్న కల్వర్టు కుంగడంతో అటుగా వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గూడూరు వ చ్చేందుకు దగ్గర మార్గం ఇదొక్కటే కావటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ కల్వర్టు నిర్మించిన తక్కువ కాలంలోనే ఇలా జరగడంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తదితర గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## హోంమంత్రి అనితకు సుగుణమ్మ ఘన స్వాగతం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** హోం మంత్రి వంగలపూడి అనితకు తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ ఘన స్వాగతం పలికారు. శనివారం శ్రీవారి దర్శనార్థం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు సుగుణమ్మ, టిడిపి నేతలు బుల్లెట్ రమణ, మునిశేఖర్ రాయల్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## అనుమతి మించి అధిక తవ్వకాలు



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నందిమాల పంచాయతీ పరిదిలోని ఎర్రగుంట గ్రామం నందు జిల్లా కలెక్టర్ అనుమతులు మించి అధికంగా అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. నాయుడుపేట -పూతలపట్టు 71వ జాతీయ రహదారి 6 లైన్‌ల విస్తర ణలో భాగంగా ఈ అక్రమ గ్రావెల్ కొనసాగుతుందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ 5000 క్యూబిక్ మెట్రిక్ టన్నులు గ్రావెల్ వాడుకోమని అనుమతులు ఇవ్వగా గ్రావెల్ తరలిస్తున్న వ్యక్తులు అనుమతుల కంటే ఎక్కువ తరలించారాని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై ఇరిగేషన్ ఎక్స్యూటివ్ ఇంజనీర్ మహేష్ ని వివరణ కోరగా కొద్ది రోజుల్లోనే చెరువును పరశీలించి తగు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

## నకిలీ వెబ్సైట్ అప్లికేషన్లను రద్దు చేయాలి

**- హోం మంత్రికి టిఎన్ఎస్ఎఫ్ వినతి**

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: యువతని పెడదారి పట్టిస్తున్న బెట్టింగ్ నకిలీ ట్రేడింగ్ అప్లికేషన్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, అనధికారంగా వెబ్సైట్లు నిరసిస్తున్న నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ పార్లమెంటు అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ హోం మంత్రికి విజ్ఞప్తి చేశారు. శనివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయంలో హోంమంత్రి వంగలపూడి అనితను మర్యాదపూర్వ కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక కొత్త బెట్టింగ్, సెబి అనుమతి లేని బైనరీ ట్రేడింగ్, మల్టీ లెవెల్ మార్కెటింగ్ యాప్స్ అందుబాటులో ఉన్నాయని, యువతను, నిరుద్యోగులు సులభ మార్గంలో డబ్బులు సంపాదించుకోవచ్చు అని మభ్యపెట్టి వారి నుంచి లక్ష రూపాయలు పెట్టుబడి రూపంలో డిపాజిట్ గా తీసుకుంటున్నారన్నారు. యువత ఆశపడి అప్పులు చేసి అధిక మొత్తంలో చెల్లించిన తర్వాత యాపులన్నీ కూడా ఆఫ్ లైన్ లోకి వెళ్ళిపోతున్నాయని చెప్పారు. . ఇలాంటి బోగస్ అప్లికేషన్లు, వెబ్సైట్ ల నిర్వాహకులు ప్రమోట్ చేస్తున్న ఇన్ఫ్లుయెన్సర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# అయ్యన్నపాత్రునికి సముచిత స్థానం

**- టీడీపీ రాష్ట అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్**
**- జిల్లా అధ్యక్షులు సి ఆర్ రాజన్**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ శాసనసభ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యన్న పాత్రునికి కూటమి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్,జిల్లా అధ్యక్షులు సిఆర్ రాజన్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ శాసనసభకు స్పీకర్‌గా చింతకాయల అయ్యన్న పాత్రునికి కూటమి తరఫున స్పీకర్‌గా ఎంపిక చేసి ఏకగ్రీవంగా రాష్ట్ర శాసనసభ సభాపతిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరఫున హృదయపూర్వకమైన అభినందనలు తెలియ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఈ 16 వ శాసనసభకు వెనుకబడిన కులాలు కు చెందినటువంటి సీనియర్ రాజకీయ నాయకుడు ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎంపిక అయ్యి నాలుగు పర్యాయాలు మంత్రిగా పనిచేసినటువంటి వ్యక్తి ,కొన్ని దశాబ్దాల పాటు ప్రజా జీవితంలో ఉంటూ ప్రజలకు సేవ చేసినటువంటి వ్యక్తి ఈరోజు స్పీకర్ గా ఎన్నిక కాబడి బాధ్యతలు స్వీకరించడం హర్షదాయకం దీనికి అభినందనలు తెలియజేస్తున్నాం అన్నారు. మాజీ జగన్మోహన్ రెడ్డి యొక్క తీరును మేము తీవ్రంగా ఆక్షేపిస్తున్నామని ఎందుకంటే నిన్న శాసనసభలో ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆయన పట్ల ఉదారంగా వ్యవహరించారు. ప్రతిపక్ష నాయకుడు హోదా పొందలేక పోయినా ,సాధారణ శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసి నా వైకాపా వారి కోరిక మేరకు ఉదారంగ వ్యవహరించి అసెంబ్లీ గేటు వద్దకు వారి వాహనాన్ని అనుమతించి మంత్రులు ప్రమాణం అయిన తర్వాత ఆయనకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం కూడా కల్పించారు . అయితే ప్రమాణస్వీకారం అయిన వెంటనే శాసనసభ నుండి బయటికి వెళ్లిపోవడం జరిగింది, శనివారం సభాపతి ఎన్నిక సందర్భంగా విపక్ష సభ్యులు కూడా సభలో ఉండి ఎన్నికలో పాల్గొని సభాపతి తన సీటుకు తీసుకొని వెళ్లేటప్పుడు విపక్ష పార్టీ శాసనసభ సభ్యులు ఆయనతో పాటు వెళ్లి ఆయనను సభాపతి సీట్లో కూర్చుని పెట్టవలసిన సంప్రదాయం శాసనసభలో ఉంది అయితే ఈరోజు జగన్మోహన్ రెడ్డిగాని వైకాపా శాసనసభ్యులు ఎవరు కూడా హాజరు కాకపోవడం చాలా దురదృష్టకరం. వారు సభ సంప్రదాయాలను అగౌరవ పరిచారు ఇది మంచి సంప్రదాయం కాదు ఇప్పటికైనా కూడా జగన్మోహన్‌రెడ్డి మీ యొక్క తీరును మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది .ఇప్పటికే 11 సీట్లకు పరిమితం చేశారు. అయ్యన్నపాత్రుడు పైన మీరు చేసినటువంటి అరాచకాలను రాష్ట్ర ప్రజలు మర్చిపోరు ఈ అరాచక ప్రభుత్వంలో ఆయన పైన అనేక సార్లు దాడులు చేశారు. అక్రమ కేసులు పెట్టి వేధించారు అటువంటి వ్యక్తి ఈరోజు శాసనసభాపతి సీట్లో కూర్చున్నప్పుడు కనీస మర్యాద కూడా పాటించకపోవడం వీరి యొక్క అహంకారానికి నిదర్శనంగా భావిస్తున్నాం ఇది ఆయనకే మంచిది కాదు. ఇప్పటికైనా మీ తీరు మార్చుకోవాల్సిందిగా వైకాపా నాయకులను హెచ్చరిస్తున్నామన్నారు. అనంతరం చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిఆర్ రాజన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి, బిజెపివారికి కూడా బీసీల పట్ల ఉన్న మక్కువ తెలుస్తోంది. బీసీలకు అత్యధిక టీడీపీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచి మా జీవితాన్ని బాగు చేస్తారు. ఈ సందర్భంగా టీడీపీని అభినందిస్తూ అలాగే చంద్రబాబు నాయుడు లోకేష్, పవన్‌కళ్యాణ్ బిజెపి నాయకులకు మా అభినందనలు తెలియజేస్తూ మా బీసీలు అందరూ కూడా తెలుగుదేశం పార్టీ వైపే ఉండాలని చంద్రబాబునాయుడు నాయకత్వంను లోకేష్ నాయకత్వాన్ని బలపరచాలని తెలియజేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, టీడీపీ నాయకులు ప్రముఖ న్యాయవాది త్రిమూర్తి తదితరులు పాల్గొన్నారు.


అయ్యన్నపాత్రునికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా టీడీపీ నాయకులు

# టీటీడీ విద్యాసంస్థల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**- ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట అధ్యక్షుడు ఎం.హేమాద్రి**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** టీటీడీ విద్యాసంస్థల్లో ప్రవేశాలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థులకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. హేమాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీరియా సమావేశంలో ఆయన వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. విద్యారంగంగా తిరుపతిలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు లేకపోవడం బాధాకరమన్నారు. ఫలితంగా పేద విద్యార్థులు ప్రదేశాలు కళాశాలల్లో అడ్మిషన్స్ పొందే స్థోమత లేక చదువులకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తిరుపతిలోని టీటీకి జూనియర్, డిగ్రీ కళాశాలల్లో రాష్ట్ర వ్యాప్తంగానున్న 20 జిల్లాలకు ప్రాధాన్యుడు కల్పిస్తున్నారన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు మంచి మార్కులు వచ్చినా టిటిది విద్యాసంస్థల్లో సీట్లు రావడం లేదన్నారు. అధికారులు తక్షణం స్పందించి ఉమ్మడి చిత్తూరు జిల్లా విద్యార్థులకు 50 శాతం సీట్లు కేటాయించి తర్వాత రాయలసీను జిల్లాలకు న్యాయం చేస్తూ అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాదిగ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు టి.సుధాకర్, భారతీయ దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేడీ ప్రసాద్, ఎస్వీయూ వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం నేత ప్రేమ్ కుమార్, భారతీయ దళిత విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు కొండ యుగంధర్, సుకుమార్ పాల్గొన్నారు.



## హోం మంత్రి అనితకి బీసీ నేతలు స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనితకు బీసీ నేతలు ఘన స్వాగతం పలికారు. మొట్ట మొదటిసారి హోం మంత్రిగా బాధ్య తలు చేపట్టి శ్రీవారి దర్శనార్థం శని వారం రేణిగుంట విమానాశ్రయం చేరు కున్న హోం మంత్రి వంగలపూడి అని తకు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు కల్లూరు నాగరాజుగౌడ్, తమిళ బీసీ సంఘం నేత రామ్ కుమార్ నాడార్, బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు వీర కిరణ్, మేడుకుర్తి విశ్వనాథం, డిపి ఆనంద్, వాలముని ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.

## పెద్దపంజాణిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్థానిక ఉన్నత పాఠశాలలోనే ఈ విద్యా సంవత్సరం నుండి జూనియర్ కళాశాల అడ్మిషన్లు ప్రారంభిస్తున్నట్లు పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవ పిళ్ళై తెలిపారు. ఈ విద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వం పెద్దపంజాణికి జూనియర్ కళాశాల మంజూరు చేసిందని ఎంపీసీ, సీఈసీ గ్రూపులు ప్రస్తుతం ఈ కళాశాలలో అందుబాటులో ఉంటాయన్నారు. కావున తల్లిదండ్రులు తమ విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేర్పించి, కళాశాల అభివృద్ధికి దోహదపడాలన్నారు.

## కాణిపాకం వరసిద్దునికి రూ.3 లక్షల విరాళం



**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారి నిత్య అన్న దాన పథకానికి తిరుపతికి చెందిన సి.కిషోర్ రెడ్డి శనివారం 3 లక్షలు రూపాయలను అం దజేశారు. ఈ విరాళ దాతకు ఆలయ సంప్ర దాయ ప్రకారం స్వామి వారి దర్శనం భాగ్యం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజే శారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పీ. బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటుపుస్తకాలు పంపిణీ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్ సార్ ఆదేశాన్ని ప్రకారం డాన్ టు డిస్క్ ప్రోగ్రాం సూర్యుడు ఉదయించినప్పటి నుంచి అస్తమించే వరకు సేవలు చేయడం లోభాగంగా చౌడేపల్లెలో వాసవి క్లబ్ మరియు వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తెలుగు నందు నాలుగవ క్లాస్ ఐదో క్లాస్ చదివే పిల్లలకి నోట్ బుక్స్, స్టేషనరీ కిట్స్, బ్లైండ్ పీపుల్స్‌కి స్టిక్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అయిన వరదరాజులు, రీజియన్ చైర్మన్ బాలాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ రమ్య రమేష్ , ఎంఇఓ కేశవరెడ్డి, ఎంఈఓ 2 తిరుమలమ్మ స్కూల్ హెచ్‌ఎం జగన్మోహన్ రెడ్డి, వాసవి క్లబ్ వనిత క్లబ్ అధ్యక్షులు రామ్ కుమార్, ఉషారాణి కార్యదర్శులు శ్రీనాథ్, పుష్పలత కోశాధికారులు లోకేష్, లలిత కుమారి, మెంబర్స్ అందరూ హాజరవ్వడం జరిగినది.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: ప్రిన్సిపాల్


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని వెదురుకుప్పం డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద కోరారు. శనివారం కళాశాలలో మత్తు పదార్థాలు వాడడం ద్వారా కలిగే అనర్థాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్‌కు అలవాటు పడకూడదని, వాటిని వినియోగించడం ద్వారా కలిగే అనర్థాల గురించి ఆమె విపులంగా విద్యార్థులకు వివరించారు కార్వేటినగరం ఎస్బీ ఇన్స్పెక్టర్ లక్ష్మీ దుర్గయ్య మాట్లాడుతూ విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండి, వాటి నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా యజ్ఞం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** చవట గుంట మహాభారతం ఉత్సవాల్లో భాగంగా శనివారం యజ్ఞం పూజను అత్యంత వైభవంగా జరుపుకు న్నారు. ద్రౌపది అమ్మవారిని ప్రత్యేకంగా అలం కరించి పూజలు చేశారు యజ్ఞం పూజకు బ్రా హ్మణ పల్లెకు చెందిన వైస్ ఎంపీపీ రమణ సు బ్రహ్మణ్యంరెడ్డి ఉభయదారులుగా వ్యవహరిం చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ధర్మకర్త పేట రాధాకృష్ణారెడ్డి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

## - డిఎస్పీ, మున్సిపాలిటీ కమిషనర్


డిగ్రీ కాలేజీ మైదానాన్ని శుభ్రపరుస్తున్న మున్సిపాలిటీ సిబ్బంది

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల మైదానాన్ని శ్రీకాళ హస్తి పురపాలక సంఘం కమిషనర్ ఎం రమేష్ బాబు సిబ్బందితో క్రీడా మైదానాన్ని శ్రీకాళహస్తి డిఎస్పి ఉమామహేశ్వర రెడ్డి, టూ టౌన్ సీఐ రారాజు.. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు క్రీడ మైదానాన్ని శుభ్రప రిచి ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి డీఎస్పీ ఉమామహేశ్వర రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణంలో బహిరంగ ప్రదేశాలలో బహిరంగంగా మద్య తాగడం వల్ల అనేక గొడవలు జరుగుతాయని నేపథ్యంలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలియ జేశారు. శ్రీకాళహస్తిలో 17 బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ ఉన్న మద్యం బాటిల్లను చెత్తా చెదారాన్ని శుభ్రపరుస్తూ ఆ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుతున్నామని, మద్యం తాగే వ్యక్తులు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగరాదని తెలియజేశారు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతూ పోలీసులకు దొరికితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వాకర్ అసోసి యేషన్ సభ్యులు మాట్లాడుతూ శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ క్రీడా మైదానంలో రాత్రి సమయంలో కొంతమంది ఆకతాయిలు మద్యం సేవిస్తూ, ఈ ప్రాంతాన్ని అపరిశుభ్రం చేస్తున్నారని, పోలీసులు దీనిపై పటిష్టమైన చర్య తీసుకొని, నేడు ఈ క్రీడా మైదానాన్ని శుభ్రపరిచి, ఇకపై బహిరంగ ప్రదేశాలు మద్యం తాగే వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని చెప్పడం సంతోష తగ్గ విషయమని, తాము ఈ ప్రాం తంలో తమ పోలీసుల ఆధ్వర్యంలో అసోసియేషన్ తరపున హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలియజేశారు, పురపాలక సంఘం సిబ్బంది సహాయంతో బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న స్థలాలను గుర్తించి ,వాటిని పరిశుభ్రం చేస్తున్న పోలీసు వ్యవస్థకి పరిపాలన సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మనంగా ఒలింపిక్ డే ప్రదర్శన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఒలింపిక్ డే సందర్భంగా తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం క్రీడాకారులతో నగరంలో శనివారం వేడుకగా ఒలింపిక్ ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఉప విద్యాశాఖాధికారి బాలాజీ, డీఎఎస్వో సయ్యద్ సాహెబ్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ పాల్గొని జెండాఊపి ఒలపింక్డే ప్రదర్శనను ప్రారంభించారు. స్పోర్ట్ కాంప్లెక్ నుంచి క్రీడా జ్యోతితో వందలాదిమంది క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడా సంఘాల నేతలు ప్రదర్శన ర్యాలీ చేపట్టారు. బాలాజీ కాలనీ నుంచి టౌన్ క్లబ్, క్యాంపస్ స్కూల్ మీదుగా తిరిగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ తిరిగి స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు క్రీడాకారుల ప్రదర్శన త్యాలా సాగింది. ఈ కార్యక్రమంలో ఒలింపిక్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీధర్, హెచ్.సాయికుమార్, ఎంవీఎస్.మణి, శివప్రసాద్, ప్రసన్నకుమార్రెడ్డి, ఏ. ఈశ్వర్ ప్రకాష్, పీఏటీలు విజయకుమారి, సుధారాణి. జెన్ స్పోర్ట్స్ కిరణ్ కుమార్, రెడ్డెప్ప, కైలాష్, షణ్ముగం, రాజనరసింహ, గజేంద్ర, మురళి, సురేష్, మాలిని, హిందూజ, శశి, వివిధ పాఠశాలల క్రీడాకారులు పాల్గొన్నారు.

## డయరియాపై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్

**వాకాడు, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా కలెక్టర్‌గా ధ్యాచంద్ కొత్తగా బాధ్యతలు తీసుకున్న తర్వాత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించారు. శనివారం జిల్లాలోని వివిధ శాఖలపై మండల స్థాయిల అధికారులతో ఆయన సమీక్ష చేపట్టారు, ముఖ్యంగా ఆయా మండలంలోని జులై 1 నుండి ఆగస్టు 31 వరకు దయారియా పై ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సంబంధించిన వైద్య అధికారులకు, వాకాడు మండల స్థాయి అధికా రులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. జిల్లాలోని మండల స్థాయి గ్రామాలలో (నీళ్ల విరోచనాలు) జరగకుండా వివిధ శాఖ అధికారులు సిబ్బంది, వైద్య అధికారులతో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలో జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని కలెక్టర్ అధికా రులను, మండల స్థాయి సిబ్బందిని ముందస్తు జాగ్రత్తలు సూచిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో తాహసిల్దార్ నర సింహారావు, డిప్యూటీ తహశీల్దార్ సందీప్, ఎంపీడీవో వెంకటేశ్వరావు, మండల స్థాయి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు జేసీఐ స్కాలర్ షిప్ మంజూరు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పేద విద్యార్థులు మంచి చదువులు చదువుకొని ఉన్న శిఖరాలను అధిరోహించాలనే సంకల్పంతో జూని యర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు మంజూరు చేయనున్నట్లు జేసీఐ అధ్యక్షుడు చైతన్య తేజ్, పూర్వ అధ్యక్షుడు గుణశేఖర్ తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జేసీఐ ప్రతి ఏటా పేద విద్యార్థుల విద్యాభివృద్ధిని కాంక్షిస్తూ సేవా దృక్పతంతో పేద విద్యార్థు లకు స్కాలర్ షిప్లు అందిస్తూ వారికి చేయూతనిస్తోందన్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా ప్రభుత్వ పాఠశాలల్లో 8,9,10వ తరగతి చదువుతున్న పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరికి రూ.2,500లు చొప్పున స్కాలర్ షిప్లు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 29వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9550976027, 799799 1101లను సంప్రదించాలని తెలిపారు. ఈ సమావేశంలో జేసీఐ కార్య దర్శి శేషసాయి, ఉపాధ్యక్షులు దొరస్వామిరాజు. రత్నశేఖర్, నామా రాజేష్ పాల్గొన్నారు.



## బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలలని మండల విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.ఆరు సంవత్సరాలు పైబడిన బాలబాలికలు ప్రతి ఒక్కరూ పాఠశాలకు వెళ్లాలని మండల విద్యాధికారి గోపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం తలపెట్టిన నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా పెద్దపంజాణిలోని జాతీయ రహదా రిలో ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలు పనిలో కాదు పాఠశాలలో ఉండాలనే నినాదం చేస్తూ అవగాహన కల్పిం చారు. గ్రామ వార్డు వలంటీర్ల సాయంతో పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించే విధంగా కిందిస్థాయి సిబ్బంది చొరవ తీసుకోవాలని మండల విద్యా శాఖాధికారి సూచించారు. ఈ కార్య క్రమంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశవ పెళ్ళై, గ్రామ రెవెన్యూ అధికారి సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## గొట్టిపాటిని కలసిన ఎమ్మెల్యే పాశం

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సహకరించాలని విద్యుత్‌శాఖ మంతి గొట్టిపాటి రవికుమార్‌కు ఎంఎల్ఏ పాశం సునీల్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాల అనంతరం మంత్రి కార్యాలయంలో ఎంఎల్ఏ సునీల్‌కుమార్ కలసి అభినందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న రైతులకు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసేందుకు సబ్ స్టేషన్లు నిర్మాణాలపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వినతులపై మంత్రి ఆనుకూలంగా స్పందించారు.

**అనంతరామును కలిసిన ఎమ్మెల్యే పాశం**

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలో వెనుకబడిన తరగతులకు సంబంధించిన పిల్లలు అధికంగా ఉన్నారని వారి చదువు కోసం, నియోజకవర్గంలో ఉన్న బిసి పాఠశాలలో అదనపు సీట్లు లేదా అదనపు సెక్షన్లు మంజూరు చేయించి పిల్లలుకు అడ్మిషన్ లు అందించాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ యువ నేతలకు సన్మానం



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి,తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేట్ యూత్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ రవి నాయుడు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ లను నాయుడుపేట టిడిపి యువ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ , తెలుగు యువత నాయకులు నెలవల ప్రసాద్, పెద్ద సబ్బు, గిరి,విష్ణు లు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయుడు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ లకు శాలవాలు కప్పి,సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీకాళహస్తి నడికుడి రైల్వే పనులు. మన్నవరం బెల్ ఫ్యాక్టరీ కొనసాగించాలి

**- మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ డిమాండ్**



నిరసన తెలియజేస్తున్న మాజీ ఎంపీ చింతా మోహన్

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడికుడి రైల్వే లైన్ పనులు. మాన్నవరం బెల్ ఫ్యాక్టరీ పునరుద్ధించాలని. శ్రీకాళహస్తి పట్టణం ఆర్టీసీ బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద తిరుపతి పార్లమెంటు మాజీ సభ్యులు. డాక్టర్ చింతా మోహన్ డిమాండ్ చేశారు. నడిపుడి రైల్వే ట్రాక్ పనులు కొనసాగించాలంటూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో నడికుడి రైల్వే ట్రాక్ బడ్జెట్ కేటాయించాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని. రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి మన్నవరం బెల్ ఫ్యాక్టరీ, పునరుద్ధరించి స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైకాపా కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటాను

**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** వైకాపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శ్రీకాళహస్తి మండలం. తొట్టంబేడు మండలం వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలందరికీ నన్ను ఆదరించి అభిమంచిన వారందరికీ నా ధన్యవాదాలు గడిచిన 5 సంవత్సరాలలో మన శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, ముఖ్యంగా మన పార్టీ నాయకులకి, కార్యకర్తలకు నాకోసం పని చేసిన వారికి, నా మంచి కొరినవారికి కష్ట సుఖాలలో నాకు ఎప్పుడు అండగా నిలుచుకుని వారందరికీ నా పాదాభివందనాలు తెలియజేశారు, మీ అందరికి ఎలాంటి కష్ట ఉన్న నేను మీ అందరికి అండగా ఉంటాను, మిమ్మల్ని ఎవరైనా ఇబ్బంది పెడితే మీరు ఎవరు బయపడకండి మీకు తోడుగా నేను మన పార్టీ మీకు అండగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభ్యం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతిలో పండించిన చిరుధాన్యాలు తినడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, తద్వారా శారీరక ఎదుగుదల కలిగి దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం పొందేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయని టాటా ట్రస్టు వీఆర్వో శ్రీకాంత్ స్పష్టం చేశారు. రాష్ట్రీయ సేవా సమితి, మహిళా పొదుపు సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో టాటా ట్రస్టు సహకారంతో శనివారం సంజయ్ గాంధీ కాలనీ రాస్ క్లస్టర్ కార్యాలయంలో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టాటా ట్రస్టు పిఆర్ఓ శ్రీకాంత్ విచ్చేసి మాట్లాడారు. ప్రస్తుత కాలంలో కలుషితమైన ఆహారం అలవరుచుకుని అనారోగ్యాల బారిన పడాల్సిన దుస్థితి ఏర్పడుతున్నదని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు చిరుధాన్యాలు తినడం ద్వారా మనలో శారీరక ఎదుగుదల దీర్ఘకాలిక వ్యాధుల నుండి ఉపశమనం పొందొచ్చు అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గోబీ, చికెన్ ఫ్రైడ్ రైస్ బిర్యానీ వంటి మసాలా ఆహార పదార్ధాలను తినడం అనారోగ్యానికి దారితీస్తాయని, రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, పాములు అరికలు వంటివి తినడం ద్వారా అనారోగ్యానికి శ్రేష్టకరమన్నారు. చిన్న వయసు నుండే పిల్లలకు వీటిని అలవాటు చేస్తే పిల్లలు ఎదుగుదలకు దోహదపడమే కాకుండా భవిష్యత్తులో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా పెరిగి క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల నుండి బయటపడే అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరోగ్యంగా జీవించడానికి రాస్, టాటా ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. రాస్ అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ కోవిడ్-19 నేర్పిన పాఠాల నుండి ప్రజల జీవన విధానాన్ని ఆరోగ్య విధానంలో తగు జాగ్రత్తలు తీసుకుని వ్యాధి నిరోధక శక్తినిచ్చే సమతుల్య ఆహారం తీసుకోవాలని తెలిపారు. సాధారణంగా మానవ శరీరంలో బరువు తగ్గడం క్రమంగా జ్వరం రావడం తలనొప్పి రావడం మూత్రనాళాల్లో రక్తం రావడం నిత్యం నీరసంగా ఉండడం తదితర కారణాలు ఉంటే వ్యాధి నిర్ధారణ వైద్యుని సలహాల ద్వారా చేయించి వైద్య బృందం ఇచ్చే సలహాలను అదృష్టంగా భావించి ఆరోగ్యమే మహాభాగ్యంగా కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిపి, షుగర్, హెపటైటిస్, బిపి పరీక్షలు ఉచితంగా 150 మందికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది సీతామహాలక్ష్మి, క్లస్టర్ లీడర్లు జయమ్మ, డీసీ దేవి పాల్గొన్నారు.

## నేను బడికి పోతా కార్యక్రమంలో వందశాతం నమోదు చేయాలి

**పుత్తూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 13 వ తేదీ నుండి 12 వ తేదీ వరకు 'నేను బడికి పోతా' కార్యక్రమము మండల పరిధిలో ఉన్న అన్ని హేబిటేషన్ నందు క్యాంపెయిన్ నిర్వహించి, నూరు శాతం నమోదు చేయాలని, ప్రతి గ్రామములో ఇంటింటి సర్వే నిర్వహించి, పాఠశాలలో నమోదు కాని విద్యార్థులను గుర్తించి, స్టూడెంట్స్ డ్రాప్ అవుట్ రేటు తగ్గించడం, విద్య పట్ల అవగాహన, ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. పాఠశాల100 శాతం విద్యార్థుల నమోదు, బడి బయట విద్యార్థులు లేకుండా చూడడం, ముఖ్య ఉద్దేశమని మండల విద్యాశాఖ అధికారులు బి. తిరుమల రాజు, ఎం. బాలసుబ్రమణ్యం తెలియజేసారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేబీఆర్ పురం పరిధిలో ఉన్న గ్రామాలలో పర్యటించి గ్రామంలో ఉన్న అందరికీ విద్యార్థులందరూ పాఠశాలల్లోనే ఉండాలని తెలియజేసారు. ఉపాధ్యాయులతో, విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు, కేబీఆర్ పురం ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, ఉపాధ్యాయులు, సి ఆర్ఎంటీఎస్ ర్యాలీలో పాల్గొన్నారు.



## మహిళల స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి చెందాలి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రతి మహిళ ఆర్థికాభివృద్ధికి చక్కటి మార్గదర్శిని చేతివృత్తులని, వానిలోని నైపుణ్యతను నేర్చుకొని స్వయం ఉపాధితో అభివృద్ధి పథకంలో పయనించాలని రాస్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాస్, జనశిక్షన్ సంస్థాన్ ఆధ్వర్యంలో కొర్లగుంటలోని మహిళలకు ఉచితంగా నిర్వహించిన టైలరింగ్ శిక్షణ శనివారంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేసి టైలరింగ్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబంలో ప్రతి ఒక్కరు పని చేస్తూ ముందుకు సాగాలన్నారు. అనంతరం జన్ శిక్షణ్ సంస్థాన్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బి.సుధాకర్రెడ్డి మాట్లాడుతూ రాస్ నిర్వహించే కార్యక్రమాల గురించి తెలియజేశారు. ప్రతి మహిళ చేతి వృత్తులతో పాటు పొదుపు సంఘాలలో చేరి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. అనంతరం టైలరింగ్ నేర్చుకున్న మహిళలకు కుట్టుమిషన్లు రుణాల రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ సిబ్బంది రామాంజనేయులు, సీతామహాలక్ష్మి, జయమ్మ, 40 మంది మహిళలు పాల్గొన్నారు.

# విద్యా సమాగ్రి పంపిణీ



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** సమాజంలో సామాజిక,ఆర్థిక అసమానతలు తొలగాలంటే విద్యతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు పేర్కొన్నారు.నేను బడికి వెళ్తా కార్యక్రమంలో భాగంగా శనివారం మండల కేంద్రమైన చిట్టమూరు గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, ఏకరూప దుస్తులు,విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచే కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. వాటిలో భాగంగా నేను బడికి పోతా కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య, ఆహారం, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల కొరత లేకుండా నియామకాలు, అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పని చేయనున్నట్లు తెలిపారు.విద్య పట్ల మక్కువతో ప్రతి విద్యార్థి లక్ష్యాలను నిర్దేశించుకుని,రాణించి ఉన్నతంగా ఎదగాలన్నారు. పాఠశాల ఆవరణలో మరమ్మతులకు గురైన కళావేదికను లక్ష రూపాయలతో ఆధునీకరించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బివి కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు గిరి,స్థానిక సర్పంచ్ మీదూరు కోటయ్య,ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.



**అరవపాలెంలో :** మండలంలోని అరవపాలెం శ్రీ సన్నారెడ్డి బాలకృష్ణారెడ్డి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శనివారం స్థానిక సర్పంచ్ నల్లారెడ్డి రాజేష్ రెడ్డి విద్యా సామాగ్రినిపంపిణీ చేశారు.విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు, బ్యాగులను నల్లారెడ్డి రాజేష్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. విద్యార్థులు విద్యా సామాగ్రిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు ఏ ప్రభావతి,స్కూల్ కమిటీ చైర్మన్ ఎల్లసిరి సుమతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 25, 26న ముఖ్యమంత్రి కుప్పం పర్యటన

**పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలి**

**జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఈనెల 25, 26తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో ఈనెల 25, 26వ తేదీలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన నేపథ్యంలో ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ బి.పుల్లయ్య, డ్వామా పీడీ ఎన్.రాజశేఖర్ సంబంధింత అధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పర్యటనలో భాగంగా 25వ తేదీన పిఈఎస్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ ద్వారా కుప్పానికి చేరుకోవడం, హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ పరిశీలన, బహిరంగ సభలో పాల్గొనడం,అధికారులతో సమీక్ష, రాత్రికి కుప్పంలో బసరెండవ రోజు ప్రజల నుండి వినతుల స్వీకరణ,ఇతరత్రా కార్యక్రమాలు అనంతరం పిఈఎస్ మెడికల్ కళాశాల నుండి హెలిపాడ్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్లడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు చేపట్టడం జరుగుతున్నదని, ఎలాంటి లోటుపాట్లు కు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ నుంచి వెళ్లే రూట్ మ్యాప్‌లను పక్కాగా సిద్ధం చేయాలన్నారు. శానిటేషన్‌ను నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు, గ్రీవెన్స్ డెస్క్ ఏర్పాటు చేయాలని, నిరంతరం విద్యుత్ సరఫరాచేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. దీనితో పాటు జిల్లాకు సంబంధించిన సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని సిపిఓను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటనకు సంబంధించి పటిష్టమైన బందోబస్తు ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని భద్రతాపరంగా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో పిఆర్, ఆర్‌డబ్ల్యుఎస్, ఆర్ అండ్‌బి ఎస్‌సి, ఇరిగేషన్‌లు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, ఉమా మహేశ్వర్ రెడ్డి,విజయ్ కుమార్ రెడ్డి, హౌసింగ్,డి ఆర్ డి ఎ మెప్మా పీడీలు పద్మనాభం, తులసి, రాధమ్మ,డి సిహెచ్ఎస్ డా.రాజశేఖర్ రెడ్డి, డిపిఓ లక్ష్మి, హార్టికల్చర్, పశు సంవర్ధక, సిరికల్చర్ శాఖల అధికారులు మధుసూదన్ రెడ్డి, డా.ప్రభాకర్, శోభారాణి, సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు కుప్పం, పలమనేరు, నగరి చిత్తూరు,ఆర్డీఓలు శ్రీనివాసులు, మనోజ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, చిన్నయ్య, కుప్పం మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమంతుడిపై ప్రసన్న వెంకన్న అభయం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి హనుమంత వాహనంపై కోదండరాముని అలంకారంలో కొలువై మాల వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, నవవ్యాకరణ పండితుడిగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధిచెందాడు. గురుశిష్యులైన శ్రీరామహనుమంతులు తత్త్వవివేచనగావించిన మహనీయులు కనుక వీరిని దర్శించిన వారికి వేదాల తత్త్వం ఒనగూరుతుంది. మధ్యాహ్నం 3 నుంచి 4గంటల వరకు పుణ్యాహవచనం, వసంతోత్సవం నిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ వాహన సేవలో ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, కంకణ బట్టర్ సూర్యకుమార్ ఆచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావుని పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా ఎంపిక చేశారు. ఈ మేరకు శనివారం మంగళగిరిలోని కేంద్రకార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సమావేశంలో ప్రసాద్‌రావు ఎంపిక జరిగింది. ఈ నేపథ్యంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కూడా సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.







# హెూంమంత్రిని కలిసిన పుష్పావతి, కుటుంబ సభ్యులు

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హెూం మంత్రి అనిత తిరుమల శ్రీవారి దర్శనార్థంలో భాగంగా శనివారం తిరుపతికి విచ్చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకట పుష్పావతి ఆమెను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకట పుష్పావతితో పాటు ఆమె కుటుంబ సభ్యులు టిడిపి నేతలు మహిళా నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి కుప్పం పర్యటనకు కలెక్టర్, ఎస్పీ ఏర్పాట్లు పరిశీలన

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** 25 తారీఖున 11 గంటలకు పిఈఎస్ మెడికల్ కాలేజీలో హెలిప్యాడ్, ఆడిటోరియంలో సమావేశ నిర్వహణ బ్యారికేడింగ్, కుప్పం బస్టాండ్ కూడలి వద్ద దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో నివాళి అర్పించుట వద్ద పుష్పాలంకరణ ఏర్పాట్లు, ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జరుగుతున్న ఆధునీకరణ పనులను, అతిథి గృహం వద్ద బ్యారికేడింగ్, తదితర అంశాలపై సంబంధింత అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పర్యటించే ప్రతి ప్రదేశం వద్ద ఇన్చార్జి అధికారులను నియమించాలని ఆదేశించారు. కుప్పం ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జరుగుతున్న ఆధునీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బి అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద పటిష్టమైన బందోబస్తు, బ్యారి కేడింగ్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా శాంతిపురం మండలం జల్దిగానిపల్లి, చిన్నారిదొడ్డి వద్ద హంద్రీనీవా కాలువను జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్, ఎస్పీ మణికంఠ చందోలు శనివారం పరిశీలించారు. హంద్రీనీవా కాలువ వద్ద ముఖ్యమంత్రి పర్యటన నిమిత్తం అవసరమైన కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు తో పాటు ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అనంతరం కుప్పం డిగ్రీ కళాశాలను పరిశీలించారు. జిల్లా ఎస్పీ ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా భద్రతా ఏర్పాట్లపై పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట జెసి పి.శ్రీనివాసులు, ఆర్ అండ్ బి ఎస్ఈ ఉమా మహేశ్వర్ రెడ్డి,పలమనేరు ఆర్డీఓ మనోజ్ రెడ్డి, డి.ఎస్.పి శ్రీనాథ్ మున్సిపల్ కమిషనర్ నాగేశ్వరరావు, తహసిల్దార్ హరికుమార్, నాయకులు మునిరత్నం, హెచ్ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116